# కాలమ్ దాటని కథ

సాయంత్రం నాలుగు గంటలయింది. వాల్తేరు స్టేషన్‌లో బొకారో స్టీల్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేయబోయే ప్రయాణీకులు, వాళ్ళని సాగనంపడానికి వచ్చే జనంతో సందడిగా వుంది. ఎంతైనా ప్లాట్‌ఫారం వాతావరణం విచిత్రంగా వుంటుంది.. ప్లాట్‌ఫారంమీద కదలబోయే ఆ బండికి 'పద్మశ్రీ' అవార్డ్ ఇవ్వవచ్చు. ఎందుచేతనంటే, అది సుఖదుఃఖాలను సమానదృష్టితో భరిస్తుంది. భారాన్ని మోస్తుంది. ఆ బండి ఎక్కబోయే వారి ముఖ కవళికలు పరిశీలిస్తే, కొందరు దుఃఖంతో



## స్టీల్ ఎక్స్‌ప్రెస్

విచారంగా వుంటారు. మరికొందరు ఏదో ఆనందాన్ని వెలిబుచ్చుతూ వుంటారు.

ఆ వాతావరణాన్ని పరిశీలిస్తున్న హరీష్ దృష్టి ఒక కంపార్ట్‌మెంట్ మీద పడింది. అక్కడ ఒక పెంకి కుర్రమూక వాళ్ళ స్నేహితుడ్ని సాగనంపడానికి వచ్చినట్టున్నారు. వాళ్ళ కిటికీ ప్రక్కనే మరో కిటికీ దగ్గర ఇద్దరు బోర్న్‌విటా పర్సనాలిటీ స్త్రీలు మరో సాగనంపే కేసులో వచ్చి, కిటికీమీద తమ బరువయిన చేతులు ఆన్చి లోపల వున్నవాళ్ళ అత్తతో 'జంతికలు' అనే సబ్జక్ట్ మీద మాట్లాడుతున్నారు.

హరీష్ దగ్గరలో వున్న ఈ కంపార్ట్‌మెంట్ మొత్తం మీద ఈ రెండు సాగనంపే సీనులు అతడ్ని ఆకర్షించాయి. ఇంతలో రైలు కదిలే సమయం ఆసన్నమయింది. గార్డ్ విజిల్ వినిపిస్తోంది. గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డ్రైవర్ కూడా జండా వూపుతున్నాడు. అయినా రైలు ఎంతకీ కదలకపోవడం చూసి, విసిగిన ఆ ఇద్దరు బోర్న్‌విటా మహిళలు వాళ్ళ అత్తతో "ఏంటే! సిగ్నల్ ఇచ్చినా, గార్డ్ విజిల్ వేసినా, రైలు ఇంకా కదలదేమే?" అని తమ సందేహాన్ని వెలిబుచ్చారు.

అది విన్న ప్రక్క కిటికీ దగ్గర వున్న కుర్రమూకలో నుంచి ఒకడు "మీరిద్దరూ ఆ కిటికీ మీదనుండి చేతులు తీయండి, రైలు అదే కదులుతుంది" అని సమాధానం ఇచ్చాడు. ఆ పెంకి సమాధానం విన్న బోర్న్‌విటా స్త్రీలకి కళ్ళు ఎర్రబడ్డాయి. రైలు కూత ఇచ్చి ప్లాట్‌ఫారం వదిలింది.

పై సీను చూసి నవ్వుకుంటూ హరీష్ ప్లాట్‌ఫారం ప్రక్కనే వున్న తన క్వార్టర్‌కి కదిలాడు.

—ఎ.ఆర్. స్వామి

ప్రబతిమాలి, మరీ మితిమీరిపోయిం తరువాత సహించ లేక 'వెళ్తున్నాను. ఇక రాను' అని చెప్పి వచ్చిందట. ఇక అక్కడికి పోదట. ఏం చేయాలో ఏమో తోచి చావడం లేదు. అతని మూర్ఖత్వానికి చావాలో? దీని అభిమానానికి చావాలో? పరువు కోసం చావాలో? అర్థం కావడం లేదే!" అని కంట తడిపెట్టింది.

"అమ్మగోరూ! మరీ అంత గిట్టకుండా ఉంటే ఇట్టమయినోడ్ని చూసి ముడేత్తే పోలా?" అంది నూకాలు తేలికగా.

ఆశ్చర్యంగా చూసి "మా ఇంట్లో ఏడుతరాలలో ఎప్పుడూ ఆడపిల్ల గడపదాటి రాలేదే. నిప్పులాంటి వంశం. అయినా ఆడపిల్లకు మళ్ళీ పెళ్ళా? ఛీ- నీ నోరు పడ. తెలిసే వాగుతున్నావా?" అంది కోపంగా.

అర్థంకాక అవాక్కయి పోయింది నూకాలు. ఆ మీదట ఆలోచించి- ఆళ్ళ కొంపల్లో ఒకసారి పెళ్ళయితే ఇక అంతే గనక మారుమనువు మాట తప్ప. ఇట్టమున్నా, లేకున్నా చచ్చినట్టు గుట్టుగా ఉంటేనే పరువూ ప్రతిష్ఠా, లేకపోతే చెడిపోయినట్టు లెక్క. ఇదేం విడ్డూరం? ఇష్టంలేని మగడితో కాపురం ఎట్టా చేత్తది?! అనుకుంది లోన.

పది రోజులయినా తిరగకుండానే సుబ్రమణ్యంగారు సుగుణను బలవంతంగా తీసుకెళ్ళి ఇష్టంలేని మగడి దగ్గర వదిలేసి వచ్చాడు.. అరచి గోల చేసిన ఆ పిల్లే- వెళ్ళింది చివరకు.

ఒక ఆదివారం మధ్యాహ్నం- అన్నాలు తిని కూర్చున్న వేళ ఒక కారు వచ్చి ఇంటి ముందు ఆగింది. ఒక ఆడకూతురు పెట్టెబేడతో దిగింది కారులో నుంచి.

"ఇప్పుడేనా రావటం? అల్లుడేడి?" అనడిగాడు సుబ్రమణ్యం- బయటకొచ్చి వస్తున్న బిడ్డను చూసి.

"నేనొక్కదాన్నే వచ్చాను. ఆయన రాలేదు" అంది నిర్మల.

'ఈ నిర్మలే గంగమ్మగారి చిన్నకూతురు' అనుకుంది నూకాలు.

"శెలవు దొరకలేదా?" అని అడిగింది గంగమ్మ తల్లి కూతుర్ను.

"పోలీసు ఉద్యోగాలకు శెలవలూ పాడు గూడా ఉంటాయా" అంది కోపంగా.

వారం రోజుల తరువాత కూడా నిర్మలమ్మ కదల లేదు; పోలీసాయన రానూ లేదు; కాగా పోగా ఈ వారం రోజులలో కొత్త విషయం తెలిసింది— ఈయమ్మను పోలీసాయన శారీరకంగా నానారకాలుగా బాధ పెడుతున్నాడట. పైగా ప్రమోషను కోసం పై ఆఫీసరుతో వెళ్ళి రమ్మని బలవంతం కూడా చేసాడట. నేను పోను అని ఎదురుతిరిగితే బూటుకాలితో తన్ని, కాలుతున్న సిగరెట్టు నడీపు మీద రెండు మూడు చోట్ల అంటించాడట.

తల్లికి చూపించుకొని ఏడ్చింది బిడ్డ. ప్రమోషన్ రానిదే నీతో కాపురం కుదరదని ఖచ్చితంగా చెప్పాడట. ఏం చేయాలో తోచక పుట్టింటికి ప్రయాణం కట్టింది నిర్మల.

పెద్దది వెళ్ళనైతే వెళ్ళింది. కాని ఇది చచ్చినా పోను అంటూంది. విడాకులు ఇవ్వటం మినహా గత్యంతరం లేదని మొండికేసింది.

విడాకులు అన్నమాట రావటానికి వీలు లేదని సుబ్రమణ్యంగారు చెప్పాడు. అయితే ఏది ఏమైనా కాపురం కుదరదని ఖచ్చితంగా చెప్పింది నిర్మల.

'అట్టాటోడితో కాపురానికంపటం ఛ-ఎంత సిగ్గు చేటు?' అనుకుంది నూకాలు.

ఇదిట్లా ఉండగా ప్రక్కింటి చంద్రం కథ రచ్చకెక్కింది.

ఈ చంద్రంగారి భార్య పేరు రమ.

వారికి పెళ్ళయి నాల్గు సంవత్సరాలు దాటింది.

పెళ్ళికి ముందు నుంచే రమకు సీనుతో సంబంధం వుంది. ఈ సీను చిన్ననాటి స్నేహితుడు.

అయితే-

రమ చంద్రంతోటే ఉంటుదట కానీ -సీనును వదలదట.

ఇది కుదరదన్నాడట చంద్రం.

"కుదరాల్సిందే - కొత్తసేపీలయితే రావు" అంది రమ మొండిగా. దాంతో బజార్నపడ్డారు.

ఈ మూడు సంగతులూ మగడికి చెప్పింది నూకాలు.

అంతావిని- "అయితే అసలు నువ్వేమంటావు?" అన్నాడు దగ్గరికి తీసుకుంటూ.

"ఆగెహ! లేడికి లేచిందే పరుగట" అని విసుక్కుని, వెంటనే ప్రసన్నంగా మారి మగడి భుజాల మీద చేయివేసి "మావా! ఏదెట్టున్నా మనసొక చోటా, మను వొక చోటా కుదురుతదంటావా?" అంది అమాయకంగా చూస్తూ.

"ఇది లోకమే పిచ్చి మొఖమా! అన్నీ కుదురుతాయి. మనుషులందరికీ న్యాయం ఒక్కటే గదా! అయినా మనిషి అంతస్తును పట్టి అక్కడక్కడా న్యాయం మారుతూనే వుంటుంది. ఒక్క సంగతి చూడు. నువ్వు మొదటోడ్ని వగ్గేసేకదా నన్ను కట్టుకుంది. మనం సుఖంగానే ఉన్నాం కదా! నువ్వు మొదటోడితోనే ఉంటే ఎలా గుండేదానివి? మన తరగతిలో ఇది తప్పు కాదు. ఇష్టమైతేనే కలిసి ఉంటాం మనం. పెద్దోళ్ళు అట్టాగాదు. ఆళ్ళకు పెళ్ళి ఒక్కసారయితే ఇక మారదు. తప్పు జరిగినా, ఒప్పు జరిగినా ఇక అంతే. పరువూ-ప్రతిష్ఠ అనేవి అడ్డం వస్తవి. ఇట్టం గాకపోయినా - తాళి మెళ్ళో పడితే ఆడేగతి. ఈడికయినా అంతే. పెళ్ళితోనే ముడెట్టుకోవాలి అన్నీను.

"ఈ పరువూ-ప్రతిష్ఠా అని పాకులాడేవాళ్ళు లోకం దృష్టిలో పడకుండా ఎన్ని తప్పులు చేసినా ఫరవాలేదు. వాళ్ళ ప్రతిష్ఠ దెబ్బతినదు గదా! 'విడాకులు ఇవ్వమని' న్యాయంగా అన్నా- తీర్పు వచ్చినా- దీన్ని మాత్రం చచ్చినా ఒప్పుకోరు.

వాళ్ళ పరువు వెలి వేసుకుంటారు."

అయోమయంగా చూసింది నూకాలు-మగడు చెప్పిందానికి.

ఇంకా అర్థమయ్యేట్టు చెప్పటం కుదరక "ఇగో ఇక ఇదింతేనే. నిద్ర వస్తాంది. బేగి పక్కెక్కు" అని చెయ్యి పట్టుకున్నాడు.

అలా ఆలోచిస్తూనే మంచమెక్కింది నూకాలు.